ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

విద్యార్థులను తనిఖీ చేసి లోనికి పంపిస్తున్న ఎంఈవో, హెచ్ఎం

కూసుమంచి, ఫిబ్రవరి 10: కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరానికి 9వ, 11వ, తరగతిలో ప్రవేశాలకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 2,135 మంది విద్యార్థులకు 1,583 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులు తెలిపారు. కూసుమంచి హైస్కూల్, పాలేరు నవోదయ, ఖమ్మం రిక్కాబజార్, ఎన్ఎస్పీ కాలనీ పాఠశాలల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. కూసుమంచి ఎంఈవో రామాచారి, హెచ్ఎం వీరాస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ ఫలితాల్లో అజీజ్ అహ్మద్ ప్రతిభ

వైరాటౌన్, ఫిబ్రవరి 10 : ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-4 ఫలితాల్లో వైరా బ్రాహ్మణపల్లికి చెందిన షేక్ అజీజ్ అహ్మద్ జిల్లాలో 57వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 1300 ర్యాకు సాధించాడు. ఈ సందర్భంగా అతడి తండ్రి షేక్ బాబుజాని (జానీ), వైరా ఏసీపీ (రైటర్) మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన పోలీస్ ఫలితాల్లో సైతం అజీజ్ అహ్మద్ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడని, తొలి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలు సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

పాలేరుకు సాగర్ నీరు నిలిపివేత

కూసుమంచి, ఫిబ్రవరి 10: పాలేరు రిజర్వాయర్‌కు వదిలిన సాగర్ జలాలను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. సాగర్ నీటిని ఆరు రోజుల పాటు వదలడంతో 4,500 క్యూసెక్కులు వచ్చినా క్రమంగా తగ్గించారు. పాలేరు రిజర్వాయర్ నీటిమట్టాన్ని 20 అడుగుల పైగా నింపాలని భావించినా అవకాశం కలగలేదు. పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాగా ప్రస్తుతం 17 అడుగులుగా ఉన్నది. పాలేరు నుంచి మిషన్ భగీరథకు 126 క్యూసెక్కులు వదులుతున్నారు.

సాగర్ జలాలతో చెరువులు, కుంటలు నింపాలి

వైరాటౌన్, ఫిబ్రవరి 10 : జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు వెంటనే సాగర్ జలాలు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు కోరారు. శనివారం ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ ధనుకుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చి, రబీలో సాగు చేసిన మొక్కజొన్న పంటలకు సాగునీరు అందించాలన్నారు. పశువులు కూడా దాహార్తికి ఇబ్బంది పడుతున్నాయన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి వరప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఊరిడి సుదర్శన్‌రెడ్డి, కోలేటి ఉపేందర్, చింతల రమేష్, రైతులు సామినేని రామయ్య, నున్నా వీరేష్, రామకృష్ణ, అప్పారావు పాల్గొన్నారు.

రైతులు సకాలంలో వడ్డీలు చెల్లించాలి

వైరారూరల్, ఫిబ్రవరి 10 : వైరా మండలం పూసపాలు సొసైటీ పరిధిలో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో తిరిగి చెల్లించాలని సొసైటీ అధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గతంలో రైతులు చెల్లించిన 7శాతం వడ్డీలకు 3శాతం రిటర్న్ వచ్చిందని, ఆ నగదును మినహాయించుకొని మిగతా అమౌంట్ చెల్లించాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు నూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **గంగవరపు ప్రవంతి** W/o: **గంగవరపు బాలకృష్ణ, తండ్రి** : **ముక్క నాగేశ్వరరావు, వయస్సు** : 42సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 6-1-246, విడిపోస్ కాలనీ, భానాపురం హచేళి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిని ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, కూసుమంచి సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో రఘునాథపాలెం మండలం, రఘునాథపాలెం గ్రామపంచాయితి పరిధిలో రఘునాథపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెం.118, 118/ఇ మిం.లే షీరిడి సాయిబాబా ఆశ్రమ ఆవరణములోని ప్లాటు నెంబరు : 8, **డాక్యుమెంట్ నెం. 5503/2023** స్థల విస్తీర్ణము : చ॥గ॥172-00 = 143-81 చ॥మీ॥ నందు నిర్మించబడిన ఇంటి నెంబరు : 2-52 with Assessment Number : 171 గల RCC Roof House Plinth Area : 595-00 అందు గల సమస్త ఫిక్చర్స్ సహితముగా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు:** పంట కాలువ, **పడమర:** రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.1, **దక్షిణము** : ప్లాటు నెం.9.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మైనారిటీ గురుకులలో సైన్స్ డే వేడుకలు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 10: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల-1లో వేడుకలను శనివారం నిర్వహించారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన షాహిస్తా అల్మాస్, కే సహస్ర, మౌనిక, అక్షయకు డీఈవో సోమశేఖర శర్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF

★I, **DHASYAM MEHER KRANTHI** CHANGED MY NAME AS **CHAGANTI MEHER KRANTHI** W/O. DHASYAM MADHU BABU R/O. Q.NO. ADE-58, C COLONY, KTPS, PALVANCHA-507115, BK DIST.
Kmm

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE

★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'మహాలక్ష్మి' సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

క్షేత్రస్థాయి తనిఖీలో కలెక్టర్ వీపీ గౌతమ్

రఘునాథపాలెం: సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

రఘునాథపాలెం, ఫిబ్రవరి 10: మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా రూ.500కు గ్యాస్ సిలిండర్‌ను అందించేందుకు వచ్చిన దరఖాస్తుల సర్వే ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. ఖమ్మం నగరం వైఎస్ఆర్ కాలనీలో జరుగుతున్న దరఖాస్తుల సర్వేను శనివారం ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ ఏజెన్సీ పేరు, గ్యాస్ నెంబర్లను డాటా ప్రకారం నమోదు చేసి సరి చూడాలని ఆదేశించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదులో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 10 : ఈ నెల 12న నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని (నేషనల్ డివార్మింగ్ డే) 20వ తేదీన చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 27న మాప్ అప్ డే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు మధిరలో ప్రజావాణి..

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రేపటి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

13న చలో నల్గొండ సభను విజయవంతం చేయాలి.. సండ్ర

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీఎమ్మెల్యే సండ్ర

వేంసూరు, ఫిబ్రవరి 10: కృష్ణా జలాలు, కేఆర్ ఎంబీపై వాస్తవాలు వివరించేందుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల సాధనే లక్ష్యంగా ఈ నెల 13న నల్గొండలో కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని లచ్చన్నగూడెంలో బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు గుత్తా శ్రీనివాస్ నివాసంలో ఛలో నల్గొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ మండల నాయకులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు తరలిరావాలన్నారు. భారత మాజీప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ వ్యవసాయ రంగంలో విశేష కృషిచేసిన స్వామినాథన్ భారతరత్న ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, మారోజు సురేశ్, నాయకులు పాల్గొన్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పెనుబల్లి, ఫిబ్రవరి 10 : మండలంలోని సూరయ్యబంజరలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంటకవీరయ్య శనివారం పలు కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శీలం వెంకటేశ్వరరావు మనువడు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సండ్ర వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్ రావు, బెల్లంకొండ చలపతిరావు, మందడపు అశోక్‌కుమార్, వంగా గిరిజాపతి, నల్లమోతు పెద్దబాబు, తడికమల్ల తాతారావు, తాళ్లూరి శేఖర్‌రావు పాల్గొన్నారు.

చలో నల్గొండ కరపత్రం ఆవిష్కరణ

వైరారూరల్, ఫిబ్రవరి 10 : కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ దొంతబోయిన శ్రీను కోరారు. మండలంలోని కొండకొడిమ గ్రామంలో 'చలో నల్గొండ' కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుజ్జర్ల పూడి దేవరాజు, కొప్పుల వెంకటేశ్వర్లు, దొంతబోయిన వెంకట్, నారాయణ, పగడాల నర్సింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో వరుస ద్విచక్రవాహనాల చోరీ

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 10: సత్తుపల్లి ప్రాంతంలో ద్విచక్రవాహనాలు వరుస చోరీలకు గురవుతున్నాయి.నెలరోజుల వ్యవధిలోనే పట్టణ, పరిసర ప్రాంతాల్లో 15 వాహనాలు చోరీకి గురయ్యాయి. అయినా ఇప్పటివరకూ ఒక్కటీ కనుగొనకపోవడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. చోరీల విషయమై చర్యలు తీసుకోవాల్సిన పోలీసుశాఖకు సరైన సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బంది మేడారం జాతర విధులకు వెళ్లడంతో దొంగలు స్వైర విహారం చేస్తున్నారు. ఈ విషయమై సత్తుపల్లి సీఐ కిరణ్‌ను 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా.. వాహనాలు చోరీకి గురయ్యాయని మూడు ఫిర్యాదులు వచ్చాయని, వీటిపై ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి ప్రధాన కూడళ్లలో తమ సిబ్బందితో నిఘా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్‌లలో ఉండేవారు సెల్లార్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచించారు. అదేవిధంగా దుకాణాల ఎదుట వ్యాపారులు సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సూచించారు.

సన్నరకాల పేరు చెప్పి మోసం చేశారు..

విత్తన కంపెనీ ప్రతినిధులతో మిర్చి రైతుల వాగ్వాదం

కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్లతో సాగు రైతులు

ఖమ్మం రూరల్, పిబ్రవరి 10: తేజా రకం కంటే సన్నగా, ఘాటు ఉంటాయి అని చెప్పి లావు రకం మిర్చి విత్తనాలు ఇచ్చి మోసం చేశారని మిర్చి రైతులు శనివారం విత్తన కంపెనీ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. సాగు రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన వల్లెపు వెంకటయ్య, యం హనుమంతరావు, తోట అంజయ్య, ఆర్ ఆంజయ్య ఎఫ్-1 హైబ్రీడ్ చిల్లీ స్టార్ 3221 అనే రకం విత్తనాలు ఖమ్మం నగరంలో కొనుగోలు చేశారు. తేజా కంటే సన్న రకం మిర్చి అని, వైరస్‌ను తట్టుకునే శక్తి ఉంటుందని చెప్పడంతో సాగు చేపట్టారు. తీరా పంట చేతికి వచ్చాక తేజా కంటే లావుగా ఉండడంతో కంపెనీ ప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయాన్ని పాలేరు నియోజకవర్గ ఉద్యానశాఖ అధికారి అపర్ణ దృష్టికి తీసుకెళ్లారు. అధికారి శాంపిల్ సేకరించి పరీక్షలకు పంపామని రిపోర్టు ఇస్తామని తెలిపారు.

ఆందోళనకు దిగిన సాగు రైతులు

నమ్మిన వ్యాపారి, న్యాయం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సదరు రైతులు ఆందోళనకు దిగారు. కంపెనీ ప్రతినిధి శనివారం గ్రామానికి రావడంతో తమకు న్యాయం చేయాలని సదరు కంపెనీ ప్రతినిధి వాహనాన్ని నిలిపివేశారు. సదరు కంపెనీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. లక్షలు పెట్టుబడి పెట్టి అప్పులు పాలయ్యామని, అధికారులు మాకు న్యాయం చేయాలని, విత్తన వ్యాపారులపై చర్యలు తీసుకోవాని రైతులు వేడుకుంటున్నారు.

నిఘా నీడలో పాత బస్టాండ్

పాత బస్టాండ్‌లో సీసీ కెమెరాల మానిటర్‌ను ఏర్పాటు చేస్తున్న ఏసీపీ హరికృష్ణ

మామిళ్లగూడెం/ఖమ్మం, ఫిబ్రవరి 10 : నగరంలోని పాత బస్టాండ్ ప్రాంతమంతా నిఘా నీడలో ఉందని, నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీపీ హరికృష్ణ తెలిపారు. శనివారం బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆర్టీసీ డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండు పరిసరాలలో నేరాలతోపాటూ అసాంఘీక కార్యకాలాపాలపై నిఘా పెట్టేందుకు ఆర్టీసీ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరాలు జరిగిన సందర్భాలలో పోలీస్ దర్యాప్తునకు, నేరాలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడంలో సీసీలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మాదక ద్రవ్యాలు, గంజాయిని అరికట్టడానికి పోలీసుశాఖ ఆధ్వర్యంలో నగరంలో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఖమ్మం వన్ టౌన్ సీఐ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి నిరాశ.. రేపు నిరసనలు

ఖమ్మం, ఫిబ్రవరి 10: అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శనివారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగాన్ని తీవ్ర నిరాశపరిచిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యారంగ బలోపేతం కోసం ఆశించిన నిధులు కేటాయించలేదని, కేవలం 7.75 శాతంతో రూ.21,389 కోట్ల నిధులు మాత్రమే కేటాయించడం దారుణమని విమర్శించారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తామని ఎన్నికల హామీల్లో చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు సీఎం అయ్యాక మాట తప్పారని విమర్శించారు. తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి

ఖమ్మం ఎడ్యుకేషన్/ఖమ్మం రూరల్, పిబ్రవరి 10: శాసనసభలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి ఎడున్నరశాతం కేటాయింపులు మాత్రమే చేశారని, కోఠారి కమిషన్ చెప్పినట్లు కేటాయించాలని యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ నవీన్‌కుమార్, పీ మహేశ్ శనివారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో నూతనంగా పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, ఉన్నత పాఠశాలలనే దశలవారీగా పబ్లిక్ స్కూల్స్‌గా మారిస్తే సరిపోతుందన్నారు.

ఎక్స్‌పోలు చిన్నారుల్లో ప్రతిభకు దోహదం

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి10: సైన్స్ ఎక్స్‌పోలు చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడుతాయని డీఈవో సోమశేఖర శర్మ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఫైన్ ఇండియా స్కూల్‌లో జరిగిన సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, కరస్పాండెంట్ ఉషారాణి, కార్పొరేటర్ శీలంశెట్టి రమ తదితరులు పాల్గొన్నారు.

మిస్ట్‌లో ముగిసిన వర్క్‌షాప్

సత్తుపల్లి, ఫిబ్రవరి 10 : పట్టణ శివారులోని కొత్తూరు మథర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు బీటెక్, ఎంటెక్, ఈసీఈ విభాగం విద్యార్థులకు జరిగిన వర్క్‌షాప్ శనివారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో వీఎస్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాద్‌కు చెందిన రిసోర్స్‌పర్సన్ డాక్టర్ రజనీకుమారి పాల్గొని విద్యార్థులకు కమ్యూనికేషన్ రంగంలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సిగ్నల్స్‌ను విశ్లేషణ చేయడం, మిషన్ లెర్నింగ్, అప్లికేషన్ సిములేషన్ పద్ధతిలో మ్యాట్‌ల్యాబ్ సాఫ్ట్‌వేర్ ద్వారా వివరించారు.

'నేడు నాలుగు జిల్లాల వైద్యుల క్రికెట్ మ్యాచ్‌లు'

ఖమ్మం సిటీ, పిబ్రవరి 10: హైదరాబాద్‌కు చెందిన ఫైజర్ ఫార్మాస్యూటికల్స్ ఆధ్వర్యంలో నాలుగు జిల్లాల వైద్యుల క్రికెట్ మ్యాచ్‌లను నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించన్నుట్లు డాక్టర్ కూరపాటి ప్రదీప్, ఫైజర్ సంస్థ మేనేజర్లు సంతోశ్, నరేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్ జిల్లాల నుంచి వైద్యులు హాజరుకానున్నట్లు చెప్పారు.

అయోధ్యకు బయల్దేరిన రామభక్తులు

కొణిజర్ల, ఫిబ్రవరి 10 : శ్రీరామదర్శన్ అభియాన్‌లో భాగంగా ప్రత్యేకంగా ఖమ్మం నుంచి అయోధ్యకు ఏర్పాటు చేసిన రైలులో బండారు నరేశ్ ఆధ్వర్యంలో కొణిజర్ల మండలం నుంచి 350 మంది రామభక్తులు బయల్దేరి వెళ్లారు. అనుమల భరత్‌కుమార్‌శర్మ, తుప్పతి నరేష్, చింతల మల్లికార్జున్, తుప్పతి దర్గయ్య, గురుదత్త భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణప్రసాద్‌ను పరామర్శించిన జడ్పీ చైర్మన్

మధిర, ఫిబ్రవరి10: మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ రోడ్డు ప్రమాదంలో స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం మధిరలోని ఆయన నివాసంలో కృష్ణప్రసాద్‌ను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, అరిగె శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు ఉన్నారు.

విద్యార్థినికి కంప్యూటర్ వితరణ

వైరాటౌన్, ఫిబ్రవరి 10 : గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం లయన్ డాక్టర్ లగడపాటి శ్రీచరిత, డాక్టర్ అవినాష్ డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థినికి కంప్యూటర్‌ను బహూకరించారు. వైరాకు చెందిన గుత్తా శ్రీనిజకు ల్యాప్‌టాప్‌ను అందించారు. కార్యక్రమంలో కాపా మురళీకృష్ణ, శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, పోతిని భూమేష్, లక్ష్మీరాజ్యం, శ్రీకాంత్, రామకృష్ణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

మెగా టాలెంట్ టెస్టు

మధిర, ఫిబ్రవరి 10: పట్టణంలోని భరత్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం మెగా టాలెంట్ టెస్టు నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం విద్యాలతవెంకటరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిశుగృహలో గుర్తుతెలియని నెలల పాప

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 9: జిల్లా స్త్రీ, శిశు సక్షేమశాఖ ఆధ్వర్యంలోని శిశుగృహలో నెలల వయసు గల ఓ పాప ఉందని జిల్లా సంక్షేమ అధికారి సుమ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పాపకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 30 రోజుల్లోపు తగిన ఆధారాలతో నూతన కలెక్టరేట్‌లోని డీడబ్ల్యూవో కార్యాలయంలో సంప్రదించవచ్చని అన్నారు. లేనిపక్షంలో ఈ పాపను అనాథగా భావించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వనున్నట్లు చెప్పారు. దత్తతకు ఆసక్తి కలిగిన వారు http//cara.wcd.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

సాయిప్రియాంకను అభినందించిన ఎంపీ లింగయ్యయాదవ్

ప్రియాంకను అభినందిస్తున్న ఎంపీ

ఖమ్మం ఎడ్యుకేషన్,ఫిబ్రవరి10: ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ విభాగంలో డాక్టరేట్ అందుకున్న పగడాల సాయిప్రియాంకను శనివారం బీఆర్ఎస్